

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 07, మార్చి 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## త్రివేణి స్కూల్‌లో అంబరాన్ని తాకిన

# సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన డా. ప్రదీప్ కుమార్, డా.. కావ్యచంద్




**ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఫన్ఫెస్ట్ పేరుతో జరిగిన పాఠశాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ ఉత్సవాల్లో విద్యార్థినీ విద్యార్థులు జానపద నృత్యాలు వన్ యాక్ట్ ప్లేలు సాంప్రదాయ నృత్యాలు స్కిట్లు ప్రదర్శించారు. ఈ కార్య క్రమానికి అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో మానసిక ఎదుగుదల మరియు శారీరక ఎదుగుదల రెండిటిని సమన్వయం చేసుకుంటూ ఉంటేనే వారిలో వికాసం బావుంటుందని సరైన వికాసం జరగాలంటే పిల్లలకు మానసిక శ్రమతో పాటు శారీరక శ్రమ కూడా అవసరమని అది ఆటపాటల ద్వారా అందుతుందని అన్నారు విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య చందు పసిపిల్లల ఎదుగుదలలో పోషకాహారం యొక్క పాత్ర ఎంతో ప్రముఖమైందని ఇటీవల కాలంలో ఆధునిక పోకడల కారణంగా పిల్లల ఆహారపు అలవాట్లు ఆహార పదార్థాలలో వచ్చిన మార్పులు కారణంగా సరైన ఆహారం అందక ఎదుగుదల లో సమస్యలు ఉన్నాయని వాటిని అధిగమించడం కోసం తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని ఆటపాటలు వినోద కార్యక్రమాలలో పాల్గొనడం వలన పిల్లల్లో మానసిక శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ గారు పాల్గొని మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో విద్యార్థుల సర్వతోముకు అభివృద్ధి కోసం ఇలాంటి పండుగలు వేడుకలు జరపడం సర్వ సాధారణమని





అంతేకాక పాఠశాలలో విద్యార్థులకు విద్యా విషయక పరిజ్ఞానంతో పాటుగా జనరల్ అంశాలపై కూడా అవగాహన కల్పించడం కోసం అన్ని రకాల పండుగలు అన్ని రకాల ఉత్సవాలు వేడుకలు నిర్వహిం చడం జరుగుతుందని తద్వారా విద్యార్థుల్లో మానసిక పరిణితి పెరుగుదలకు తోడ్పాటునం దిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేంద్రీ పాఠశాల సాధించిన విజయాలు త్రివేణి పాఠశాల అధిగమించిన మైలురాళ్లను తల్లిదండ్రులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు విచిత్ర వేషధారణలు నాటికలు నాటకాలు మొదలైనవి అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారత దిశగా మోడీ సర్కారు..**

కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల మహిళలకు చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలకు పెద్దపీట వేశారని ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్, మహిళా ఫిజీషియన్ డా. కావ్యచంద్ యాలముడి అన్నారు. దేశంలో మహిళకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం మరింత ముందుకు వెళుతుందన్నారు. చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించడం ఫలితంగా ప్రజాప్రతినిధులుగా దేశానికి అవసరమైన చట్టాలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో భాగస్వాములు అవుతారని డా.కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




